ఆస్తులు కాదు..చదువే శాశ్వతం

- అత్యధిక సంఖ్యలో మెరిట్ స్కాలర్‌షిప్ సాధించాలి
- ఉపాధ్యాయుల తపన అభినందనీయం
- విద్యార్థులు సమయం వృథా చేయొద్దు
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 22,ప్రభాతవార్త: ఆస్తులు శాశ్వతం కాదు,చదువు ఒక్కటే శాశ్వతమైనది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గొల్లపల్లి శ్రీలలితాంబికా తపోవనం దేవాలయ ప్రాంగణంలో మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్‌షిప్ ప్రత్యేక శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్

తన అనుభవాలను చెబుతున్న విద్యార్థి

నగర్‌జిల్లా, గొల్లపల్లి శ్రీలలితాంబిక తపోవనంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్ ప్రత్యేక శిక్షణ శిబిరంలో జిల్లా లోని 50 ప్రభుత్వ పాఠశాలల నుంచి 8వ తరగతి చదువుతున్న 600 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి, తద్వారా మెరిట్ సాధించిన 150 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని, వారికి ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజులుగా ప్రశాంతమైన వాతా వరణంలో విద్యార్థులకు అందించిన శిక్షణ ద్వారా వారిలో పోటీ పరీక్షలపై అవగాహన పెరిగిందన్నారు.ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు అత్యధిక సంఖ్యలో మెరిట్ సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన అవకాశాలు లభిస్తే ప్రతిభ చూపగలరని ఆయన అన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్ షిప్ టెస్ట్ కోసం సన్నద్ధం చేయడం ఉపాధ్యాయులకు విద్యార్థులపైన ఉన్న నమ్మకాన్ని గుర్తు చేస్తుందన్నారు. నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ లో విద్యార్థులు విజయం సాధించాలనిఉపాధ్యాయులు పడుతున్న తపన అభినందనీయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి సాధించిన ఐఐటి కళాశాలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన విద్యార్థులే సీట్లు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల సమయాన్ని వృథా చేయకుండా, వారి సమయాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా మహబూబ్‌నగర్ నగరంలో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామని, వారి విలువైన సమయంలో విజ్ఞానం పెంచుకునేలా మంచి గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ఇందులో తెలుగు ఇంగ్లీషు భాషలకు సంబంధించిన విలువైన పుస్తకాలన్నీ అందుబాటులో ఉంచుతామని చెప్పారు. వచ్చే వారం నగరంలోని బిసి సంక్షేమ -మిగతా3లో

విద్యాభివృద్ధికి నా పూర్తి సహకారం అందిస్తా..

పీహెచ్‌డీ స్కాలర్‌కు ల్యాప్‌టాప్ అందజేసిన ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 22, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ నగరానికి, రాజేంద్రనగర్‌కు చెందిన రామకృష్ణారెడ్డి - జి.శాంతల దంపతుల కుమార్తె జి. విశాల ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కామర్స్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్నారు.పాలమూరు యూనివర్సిటీలో ఎం.కాం చదువులో ఆమె గోల్డ్ మెడల్ సాధించి, గవర్నర్ చేతులమీదుగా పతక స్వీకారం పొందిన ప్రతిభావంతురాలిగా గుర్తింపు పొందినారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన జి.విశాల తన పరిశోధనా అవసరాల

ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

నిమిత్తం ల్యాప్‌టాప్ మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం సమర్పించగా, ఆయన వెంటనే స్పందించి ల్యాప్ టాప్ అందిస్తామని హామీ ఇచ్చారు. -మిగతా3లో

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రతిపక్షాల ఊహకందని విధంగా..

మక్తల్ అభివృద్ధి

- ఉమ్మడి ఆత్మకూరు మండలాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు
- ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం : రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ నవంబర్ 22,ప్రభాతవార్త: మొత్తం నియోజకవర్గం రాబోయే మూడు సంవత్సరాల కాలంలో అభివృద్ధి చేస్తానని మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి వెల్లడించారు. శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో గత పాలకులు నిరక్ష్యం చేశారని ప్రస్తుతం రాష్ట్రంలోనే పేరు ఎన్నికల నియోజకవర్గం ఒకటిగా తీర్చిదిద్ది ప్రతిపక్షాలకు ఊహకందని అభివృద్ధి చేయడమేతన ముందున్నకర్తవ్యమని మంత్రి అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో భాగంగా మూడు ముక్కలైన ఉమ్మడి ఆత్మకూరు మండలాన్ని వందలాది కోట్ల రూపాయలు విచ్చించి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లుగా ఆయన తెలిపారు. మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో 28 కోట్ల నిధులు వెచ్చించి 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి డిసెంబరు ఒకటవ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేత శంకుస్థాపన చేయించేందుకు సిద్ధంగా ఉన్నామని అంతేకాకుండా ఆత్మకూరు గద్వాల్ పట్టణాలను కలుపుతూ కృష్ణానదిపైఅదనపు బ్రిడ్జి నిర్మాణానికి 123 కోట్ల నిధులు ఇప్పటికే కేటాయించడం జరిగిందని అభివృద్ధి పనులకు ముఖ్య మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయించి ఉత్త ప్రాతిపదికన పనులు చేసేందుకు. ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయడమే కాకుండా అమరచింత మరియు ఆత్మకూరు పట్టణ మున్సిపాలిటీలకు 15కోట్ల నిధులు చొప్పున ప్రత్యేకంగా కేటాయించి రహదారుల నిర్మాణం మరియు అంతర్గత మురుగు కాలువ నిర్మాణాలకు తక్షణమే పనులు ప్రారంభించినట్లుగా ఆయన తెలిపారు. ఉమ్మడి ఆత్మకూరు మండలానికి 90కోట్ల నిధులు వెచ్చించి ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ప్రధానంగా ఆత్మకూరు నుండి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వరకు బిటి రోడ్డు విస్తరింపజేసి ప్రజలకు అందుబాటులో -మిగతా4లో..

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

- రాష్ట్ర ప్రభుత్వం అందించే చేయూతతో మహిళలు ఆర్థికంగా రాణించాలి
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబర్22 ప్రభాతవార్త: మహిళలు స్వశక్తితో ఎదిగి, వారి కాళ్ల మీద వారు నిలబడేలా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు చేపడుతున్నారని, మహిళలు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా రాణించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మహిళా సమాఖ్య భవన్‌లో మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, ఆడబిడ్డల శ్రేయస్సు కోసం ఫ్రీబస్ సౌకర్యం కల్పించిందన్నారు.వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా వాటికి యజమానులను చేయడం, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణను అప్పగించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగించడం వంటి చర్యల అనేక కార్యక్రమాల ద్వారా వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాల బలోపేతం, బస్సుల కొనుగోలుకు లోన్లు, సోలార్ కేంద్రాల ఏర్పాటు, వడ్ల కొనుగోలు సెంటర్ల అప్పగింత,

చీరలను పంపిణీ చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సభ్యులకు, లోన్ల వంటి ఎన్నో కీల పథకాలను మహిళల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం మహిళలకు ఫ్రీబస్సు ద్వారా 8వేల కోట్ల రూపాయలను మిగిల్చిందని, మహిళలు అందరూ బస్సు స్కీం ను వినియోగించుకుంటూనే మహిళలు ఆర్టీసీ బస్సులకు ఓనర్లు అవుతున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా పాలన రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ప్రభుత్వం తరపున తెలంగాణ ఆడబిడ్డలకు సారె పెట్టి గౌరవించాలని భావించిన సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించి.. -మిగతా3లో

నాటు వైద్యం.. ప్రాణం పణం!

- తల్లి మృతి , తండ్రీ కూతురు ఆసుపత్రి పాలు
- ఖానాపూర్ గ్రామంలో ఘటన

నాటు వైద్యంతో మృతి చెందిన చాన్ బి (ఫైల్)

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాటు వైద్యుడు నిరంజన్

బిజినేపల్లి, నవంబరు 22 ప్రభాతవార్త: నాటు వైద్యం వికటించి ప్రాణం మీదకు తెచ్చిన సంఘ టన ఖానాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నిరం జన్ 40 ఏళ్లుగా నాటువైద్యం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి వనమూలికలు తెచ్చి నాటు మందు తయారు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఏం జరిగిందో కానీ ఇంట్లో ఒక్కసారిగా నిరంజన్,భార్య చాన్ బి, కూతురు శమిమా తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. చికిత్సలు జరుగు తుండగా చాన్‌బి(62) మృతి చెందగా నాటు వైద్యుడు నిరంజన్, కూతురు శమిమా ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. అనారోగ్యానికి లేదా ప్రాణాపాయ స్థితికి నాటు వైద్యం కారణం కావచ్చు అని ముఖ్యంగా ఆధునిక వైద్యం అందుబాటులో ఉన్నప్పుడు సరైన వైద్యుడిని సంప్రదించకుండా నాటు మందులపై ఆధారపడటం ప్రమాదకరం అని వైద్యులు సూచించారు.

యువత లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

- యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, నవంబరు 22 ప్రభాతవార్త: జిల్లాలోని యువత తమలో దాగి ఉన్న కళను ప్రదర్శించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు జిల్లా స్థాయి యువజనోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జనవరి 12న జరిగే స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాల్లోని యువత కళను వెలికి తీసి ఉత్తమంగా రాణించిన కళాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పంపించేందుకు నిర్వహిస్తున్న యువజనోత్సవ కార్యక్రమంలో ఫోక్ డ్యాన్స్,చిత్ర లేఖనం, పాటలు,వక్తృవ, ఉపన్యాస పోటీలు తదితర 7 రంగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

కలెక్టర్‌కు మెమెంటోను అందజేస్తున్న అధికారులు

సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని అలుపెరగకుండా సాధన వైపు దూసుకెళ్లాలని సూచించారు. జిల్లాలోని యువత తమ అత్యుత్తమ కళా ప్రదర్శన ద్వారా డిసెంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి,జనవరి 12న జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవ వేడుకల్లో రాణించి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానికంగా ఉన్న ఇండోర్ స్టేడియాన్ని యువత సద్వినియోగం చేసుకొని,శారీరక దృఢత్వంతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. జిల్లా యువజన సర్వీసులు,క్రీడల అధికారి సుధీర్‌రెడ్డి యువజనోత్సవాల ప్రాధాన్యతను యువతకు వివరించారు. జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డిప్యూటీ కలెక్టర్ శ్రావ్య, తహసిల్దార్ రమేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆనంద్, పిడి సురేందర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆర్థిక స్వావలంబనే కాంగ్రెస్ లక్ష్యం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా చర్యలు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- గ్రామ గ్రామాన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబరు 22 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని,మహిళా ఆర్థిక స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలలో మహిళలను భాగస్వామ్యం చేస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి జంగమయ్యపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పనులు చేపట్టిందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగాప్రభుత్వం పనిచేస్తుందని ఈ క్రమంలోనే ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. సొంత కూతురికి, సొంత చెల్లెలికి విలువ ఇవ్వకుండామాట్లాడే బిఆర్‌యస్ నాయకులు నేడు నీతులు వల్లించడం విడ్డూరమన్నారు. పదేళ్ల కాలంలో మహిళలను పట్టించుకోని పట్టించుకోని నాయకులు నేడు గ్రామాల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధాలు ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. రానున్న స్థానికఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులనుగెలిపించి తనకు బలంగా నిలవాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే అభివృద్ధి సులభం అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఇతర పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మిగులుతారని ఏ ఒక్కరికి అవకాశం ఇవ్వకూడదని ఆయన సూచించారు. కార్యక్రమంలో వనపర్తివ్యవసాయ మార్కెట్‌యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లామహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ జడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, వేణుగోపాల్, నాయకులు మణిగిల్ల తిరుపతి రెడ్డి, శ్రీశైలం యాదవ్, మహిళా సమాఖ్య సభ్యురాలు అధికారులు దళితులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి ఎం. సంతోష్

గద్వాల టౌన్ నవంబర్ 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, కలెక్టర్ సంతోషీలు అన్నారు. గద్వాల మండలం గోనపాడు గ్రామంలో శనివారం పండగ వాతావరణంలో ఘనంగా చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్నవడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలనిగద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో, ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శనివారం పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, గత 15, 20 సంవత్సరాలుగా మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఈ రుణాలతో పిండి గిర్నీల ఏర్పాటు, ఆహార ఉత్పత్తుల తయారీ, ట్రాక్టర్స్, వరి కోత యంత్రాలు కొనుగోలు చేసి అద్దెకివ్వడం, ఇతర వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారన్నారు. గోనుపాడు గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కానుందని, మహిళా సంఘాల సభ్యులు దీని నిర్వహణతో నెలకు సుమారు రూ.3లక్షల ఆదాయాన్ని అర్జించవచ్చు అన్నారు. మహిళా సంఘాల ద్వారా బస్సులు నడిపేందుకు వీలుగా, వీటిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని, ఫలితంగా మహిళలు బస్సుల యజమానులుగా మారుతున్నారని, పెట్రోల్ బంకుల నిర్వహణతో కూడా

చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, కలెక్టర్ సంతోష్

లాభాలు ఆర్జించవచ్చని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడా ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతోఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా రూ. 20 లక్షల వరకు కూడా వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణంఅన్నారు.ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. జిల్లాలో గట్టు, మల్దకల్, అలంపూర్ మండలాల్లోనీ సంఘాలకు బస్సులు కొనుగోలు చేసేం దుకు ప్రభుత్వం రూ.30 లక్షల చొప్పున సబ్సిడీ మంజూరు చేసిం దని, ఆయా సంఘాలు కేవలం రూ. 6 లక్షలు చెల్లిస్తే బస్సులు కొనుగోలు -మిగతా3లో

ఆర్ఎంపి క్లినిక్‌లను సీజ్ చేసిన వైద్యాధికారులు

క్లినిక్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

వార్త ఎఫెక్ట్

నవాబుపేట, నవంబరు 22 ప్రభాతవార్త: మొన్న వార్తాపత్రికలో ప్రచురించిన మితిమీరిన ఆర్ఎంపీ డాక్టర్ల దర్జా వైద్యం శీర్షికతో వార్త పేపర్లో వచ్చిన కథనానికి జిల్లా వైద్యాధికారులు కృష్ణ ఆదేశాల మేరకు నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులు పోలీసు అధికారుల బృందం మెడికల్ ఆఫీసర్ అధికారులతో శనివారం పర్యవేక్షణ జరిపి నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరులో లక్ష్మణరావు ఆర్ఎంపీ డాక్టర్లుగా కొనసాగుతున్న క్లినిక్లను అదే గ్రామంలోని గౌస్‌పాషా క్లినిక్‌ను సీజ్ చేశారు. అలాగే నవాబుపేట మండల కేంద్రంలో కూడా ఫేమస్ ఆర్ఎంపిల క్లినిక్లను కూడా పర్యవేక్షణ జరిపి కట్టడి చేయాలని ప్రజలు వాపోతున్నారు. అర్హతలు లేకున్నా ఆర్ఎంపీలు చేయాల్సిన ప్రథమ చికిత్సకు మించి ఇంజక్షన్లు గ్లూకోజ్ బాటిల్ లు ఇస్తూ చిన్నపిల్లలకు సైతం గ్లూకోజ్ బాటిల్ ఎక్కిస్తూ ఇంజక్షన్ ఇస్తూ చిన్నపిల్లలకు సైతం ఇంజక్షన్లు ఇస్తూ యాంటీబయాటిక్ అధిక డోసులతో టాబ్లెట్లను ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న -మిగతా3లో

ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు

మద్దూరు, నవంబరు 22 ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు మద్దూర్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. మద్దూర్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మద్దూరు పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగింది.అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తుల ను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్‌తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తనిఖీలు చేస్తున్న పోలీసులు

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలి

● మంత్రి వాకిటి శ్రీహరికి బిజెపి నేతల వినతి

మంత్రికి బిజెపి నేతలు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూర్ నవంబర్ 22, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్లో ఏర్పాటు చేస్తున్నట్లుగా త్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన ఆత్మకూరు పట్టణంలో ఉన్న నేపథ్యంలో స్పష్టమైన ప్రకటన ముఖ్యమంత్రి చేత చేయించాలని ఆత్మ కూరు మండల బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ అశ్విన్ కుమార్ నేతృత్వంలో శనివారం రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి 2022 సంవత్సరంలో వైద్య విధాన పరిషత్గాడు పొందినప్పటికీ 30 పడకల ఆసుపత్రి ఇక రోగులకు సేవలు అందిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం మాత్రం సిబ్బంది కొరత మూలంగా ఆసుపత్రి స్థాయిని 23 పడకలకు కుదించడం ఎంతవరకు సమంజసమని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కనీసం శవాలను పోస్టుమార్టం చేసేందుకు కూడా సరైన సౌకర్యాలు లేక వైద్య సిబ్బంది సైతం తీవ్రఈ కట్టనుఎదుర్కొంటున్న విషయాన్ని రాష్ట్ర మంత్రి గుర్తించాలని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి ప్రతినిత్యం వందలాదిమంది రోగులు వస్తున్న నేపథ్యంలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు మిత్రుడికి తెచ్చారు. అంతేకాకుండా ఆత్మకూర్ చెరువు కట్ట పరమేశ్వరస్వామి చెరువును వైండింగ్‌ద్వారా విశాలంగా చేస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్పటికీ నేటి వరకు కనీసం చర్యలు చేపట్టకపోవడం రాష్ట్ర మంత్రి గుర్తించాలని ప్రస్తుతం మున్సి పల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో వారానికి రెండుసార్లు మాత్రమే మంచినీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలోరాబోయే వేసవికాలంలో మంచినీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలకృష్ణ ఆంజనేయులు రాము సూరి తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

11 సార్లు పాదయాత్రగా శబరిమలకు..

గురుస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

ధన్వాడ, నవంబరు 22 ప్రభాతవార్త: ధన్వాడ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో 17 సార్లు మాలాధారణ చేసి 11సార్లు శబరిమలకు మహా పాదయాత్రగా నడిచి స్వగ్రామం ధన్వాడకు చేరుకున్న రాములు అయ్యప్ప గురుస్వామికి ధన్వాడ సన్నిధానం తరపున ఘనమైన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకు ఉమేష్ గురుస్వామి, జట్రం గోవర్ధన్ గౌడ్ గురుస్వామి, ద్యావరి మల్లేష్‌గౌడ్ గురుస్వామి,వలికే ఆనంద్ గురుస్వామి, ఎర్రగుంట్ల విజయ్‌కుమార్ గురుస్వామి, నీరటి రాఘవేంద్ర నాయుడు గురుస్వామి, చాకలి అంజనేయులు గురుస్వామి, నరేంద్ర గౌడ్, జట్రంరాజేష్‌గౌడ్, కొత్తకావాలి భాస్కర్‌తోపాటు ధన్వాడ అయ్యప్ప భక్తబృందం పాల్గొన్నారు. కుర్వ రాములు అయ్యప్పపై హరిహర పుత్రుని అనంత కరుణా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, మరిన్ని పాదయాత్రలు విజయవంతంగా సంపూర్ణం కావాలని ధన్వాడ అయ్యప్ప సేవాసమితి ఆశాభావం వ్యక్తం చేసింది.

దేశాభివృద్ధికై పంచ పరివర్తన్

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వనపర్తి శాఖ

వనపర్తి రూరల్, నవంబరు 22 ప్రభాతవార్త: దేశ అభివృద్ధికి, లోక కళ్యాణానికి ప్రస్తుతము ఈ ఐదు అంశాలను పాటించవలసిన ఆవశ్యకత ఎంతగానో ఉంది అని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వనపర్తి శాఖ వారు తెలిపారు. శనివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వనపర్తి నగరం లోని పలు బస్తీలో జన జాగరణ కార్యక్రమాలను ఆ ఆ బస్తీ స్వయం సేవకులు ప్రారంభించారు. అనపర్తి పట్టణంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు జరిపి జన జాగరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జన జాగరాల్లోని ముఖ్య ఉద్దేశం బస్తీలోని కుటుంబాలను వ్యక్తిగతంగా స్వయం సేవకులు కలిసి సంఘం గురించి సంఘం ఈ వంద సంవత్సరాలలో సాధించినటువంటి ప్రగతిని వివరించడం జరుగుతుందన్నారు. సంఘ్ ప్రవేశపెట్టిన పంచ పరివర్తన్ లోని ఐదు అంశాలైన సామాజిక సమరసత, కుటుంబ ప్రభోదన్, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ, పౌర విధుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రతి బస్తీలోని స్వయం సేవకులు, బస్తి ప్రముఖులు, వివిధ క్షేత్రాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెల్కిచర్లలో పరక్ రాష్ట్రీయ సర్వేక్షణ్

సామర్థ్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎంఈఓ ఉషారాణి, రిసోర్స్‌పర్సన రవిచంచల

భూత్పూర్,నవంబర్ 22,ప్రభాతవార్త: భూత్పూర్ మండలం వెల్కిచర్లలో కేంద్ర ప్రభుత్వం విద్యాలయాలలో మూడు,ఆరు,తొమ్మిదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రవేశపెట్టిన 'పరక్ రాష్ట్రీయ సర్వేక్షణ్' పేరిట విద్యార్థుల సామర్థ్య కౌశలాలను పరీక్షించేందుకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో శనివారం భూత్పూర్ మండలం వెల్కిచర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లోమండల విద్యాధికారిణి ఉషారాణీ ఆధ్వర్యంలో స్కూల్స్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ఆనందమ్మ,లావణ్యలతో రిసోర్స్ పర్సన్ రవిచంచల పాల్గొని విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.ఈసందర్భంగా ఎంఈఓ ఉషారాణి,ప్రొగ్రాం రిసోర్స్ పర్సన్ రవిచంచల మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఎయిడెడ్,అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 3,6,9తరగతులలో ఈ సర్వేక్షణ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రీడలతో ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చు

నారాయణ పేట, నవంబరు 22 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కేంద్రములోని స్టేడియం మైదానంలో శనివారం పాఠశాలల సమాఖ్య ఆధ్వర్యంలో అండర్-14 బాలబాలికల వాలీబాల్ క్రీడా పోటీలు ఎంపికలు ఘనంగా జరిగాయి. జిల్లాలోని 13 మండలాలకు చెందిన దాదాపు 260 మంది విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ హాజరై మాట్లాడారు. వాలీబాల్ క్రీడా ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలను సాధించగలరని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన డీఈఓ గోవిందరాజు కార్యక్రమాలు జిల్లాలో చురుకుగా కొనసాగుతున్నాయని అన్నారు. ఏఎంసి చైర్మన్ సదశివారెడ్డి మాట్లాడుతూ నారాయణపేట సీఎం జిల్లా అని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ హన్మంతు, ఆర్‌టిఐ డైరెక్టర్ రాజేష్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, పీడీలు నర్సిములు, రత్నయ్య, వెంకటప్ప,అనంతసేన, సాయినాథ్,రామకృష్ణ, నర్సింహారెడ్డి, శ్రీధర్, వేణు, పారిజాత, రాజేశ్వరి, అక్తర్ పాషాబసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఎంపికైన విద్యార్థులు తేదీ 24.11. 2025 న గద్వాల్‌లో జరగనున్న ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారు. పేట మండల వాలీబాల్ జట్టు ప్రతిభ మెరిసింది. 69వ ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్ పోటీలలో పేట మండల జట్టు ఉజ్వల ప్రతిభ చూపింది. ఉత్సాహభరితంగా జరిగిన పోటీలలో 2వ స్థానాన్ని సాధించి క్రీడా రంగంలో మరోసారి ప్రత్యేక గుర్తింపు పొందింది. క్రీడాకారుల కఠోర శ్రమ, జట్టు సమన్వయం, శిక్షకుల మార్గదర్శకమే ఈ విజయం సాధించడానికి దోహదం చేశాయి. స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు జట్టుకు అభినందనలు తెలిపారు.

వాలీబాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఆత్మకూర్ నవంబర్ 22, ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు మాదకద్రవ్యాల బారిన పడకుండా దూరంగా ఉండాలని సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చేందుకు తమ వంతు ప్రయత్నించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి విజ్ఞప్తి చేశారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో జూనియర్ బాలుర కబడ్డీ క్రీడాకారులకు ఉచిత శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకుగాను గ్రామానికి చెందిన పద్మజారెడ్డి తన వంతుగా రెండెకరాల స్థలాన్ని క్రీడాకారుల కోసం కేటాయించడం అభినందనీయమన్నారు.మూలమల్ల గ్రామంలో ప్రారంభించిన జూనియర్ బాలుర కబడ్డీ క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ కానుకగా సింథటిక్ మ్యాప్‌ను ప్రారంభించారు. సింథటిక్ మాడ్ ద్వారా క్రీడాకారులు చిక్కిన కొనసాగించి రాబోయే సీఎం కప్‌లో జిల్లాకు ప్రథమ బహుమతిని అందించే విధంగా తమ వంతు ప్రయత్నం చేయాలని జిల్లాకు ప్రథమబహుమతి అందించిన పక్షంలో మూలమల్ల క్రీడాకారులకు తన వంతుగా మరో బహుమతి అందించనున్నట్లుగా ఆయన వెల్లడించారు. క్రీడాకారుల కోసం ఉచితంగా రెండెకరాల స్థలాన్ని అందజేసిన పద్మజా రెడ్డి మాట్లాడుతూ బాలురతో పాటుగా బాలికలకు కూడా ఉచిత శిక్షణ అందించేందుకు జిల్లా కలెక్టర్ ప్రోత్సహించి సౌకర్యాలు కల్పించినపక్షంలో తాము ముందుండి శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని విజ్ఞప్తి చేయడంతో క్రీడాకారులకు అవసరమైన మేర సౌకర్యాలు కల్పించేందుకు తన వంతుకృషి చేస్తానని జిల్లా కలెక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులతో పాటుగా తాసిల్దార్ చాంపాషా ఎంపీడీవో శ్రీపాదూ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

సింథటిక్ మ్యాట్‌ను క్రీడాకారులకు అందజేస్తున్న జిల్లా కలెక్టర్

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధించాలి

ఆత్మకూర్ నవంబర్ 22,ప్రభాతవార్త: రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా అధ్యాపక బృందం బోధన కొనసాగించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అధ్యాపకులను ఆదేశించారు. శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వం ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాల కల్పన గురించి విషయాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా స్వయంగా పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు. విద్యార్థిని విద్యార్థులు మేధావులను ఆదర్శంగా తీసుకుని విద్యను అభ్యసించాలని తద్వారా సత్ఫలితాలు సాధించేందుకు తోడ్పాటు అందిస్తుందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంబడి ఆత్మకూరు ఎంఈఓ బాలరాజు తాసిల్దార్ షేక్ చాంద్ పాషా తదితరులతో పాటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సైదులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

అమరచింత నవంబర్22, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు, ఆర్ ఎన్ రమేష్ మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మికుల సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడులను అమలు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాలను అమలు చేయడానికి కార్మిక సంబంధించిన 29 చట్టాలను రద్దు చేశారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగులేబర్ కోడుల వల్ల దేశంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు రోజుకు 12గంటల పని దినం చేయాలని నిబంధన ఉందని ఆయన అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో కార్మికులకు మేలు జరుగుతుందని చెప్పడం కార్మిక హక్కులను హరించడమేనని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అమలు చేసిన నాలుగు చట్టాల వల్ల కార్మికుల హక్కులను సాధించుకోవడానికి సమ్మెహక్కు కూడా కోల్పోగుతామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన చట్టాలకు వ్యతిరేకంగా దేశంలో ఉన్న కార్మిక వర్గం ఐక్య ఉద్యమాల ద్వారా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, అజయ్ మద్దతు గా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, మున్సిపల్ కార్మికులు, ఆశ వర్కర్లు, హమాలీ సంఘంనాయకులు మహంకాళి ప్రభాకర్, ప్రేమ్‌కుమార్, పివెంకటేష్, డినరసింహ, కాకిశీను, సునీల్, హరికృష్ణ, బాలేశ్వరమ్మ,వజ్రమ్మ, వెంకటేశ్వరమ్మ, రేణుకలత, సునీత, పుష్ప, సుజాత, రసీదా, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

భక్తులకు వసతులు కల్పించాలి

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్

చిన్న చింతకుంట, నవంబరు 22 ప్రభాతవార్త: ఎంతో ప్రాచుర్యం పొందిన శ్రీ కురుమూర్తి దేవస్థానం కు వచ్చే భక్తులకు వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం, దేవాదాయ శాఖ భక్తులకు సరిపడా వసతులను కల్పించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి శాంతి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం శ్రీ కురు మూర్తి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు .పార్టీ శ్రేణులు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం జాతర మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా టెండర్ల రూపంలో కోటి పైగా ఆదాయం వస్తున్న భక్తులకు వసతులు కల్పించడంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారని అలాంటి మహిమగల వెంకటేశ్వరుడి ప్రతి రూపంగా కొలవబడుతున్న శ్రీకురుమూర్తి స్వామి ఆలయ అబి. వృద్ధిని ప్రభుత్వం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.శ్రీ కురుమూర్తి దేవస్థానాన్ని ప్రసాద స్కీమ్ కు ఎంపిక చేసి అభివృద్ధి చేయాలని విలేకరులు ప్రశ్నించగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతంతో కాకుండా పాత విధానాన్ని తీసుకురావడం బీసీలను మోసం చేయడమేనని ఆయన తెలిపారు. బీసీల అండగా బిజెపి ఎప్పుడు పనిచేస్తుందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపుకై ఈనెల 30న హైదరాబాదులో వర్క్ షాప్ ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో బిజెపికి ఆదరణ ఉన్న కొంతనాయకత్వ లోపం కారణంగా వెనుక పడుతున్నామని ఆయన తెలిపారు. స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టేందుకు వందేమాతరం గీతం ఎంతో స్ఫూర్తి ,ఐక్యతను చాటిందని ఆ గీతాలపనతోనే బ్రిటిష్ లను తరిమికొట్టామని ఆయన తెలిపారు.ఎంతోస్ఫూర్తినిచ్చే వందేమాతర గీతం100 సంవత్సరాలు పూర్తి చేస్తుందని, ప్రతి ఒక్కరూ సమూహంగా ఏర్పడి ఐక్యతతో ఆలాపించాలని, భావితరాలకు వందేమాతర గీతాన్ని అవశ్యతను వివరించాలని ఆయన తెలిపార్థు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దశరథ్, బిజెపి నాయకులు నంబిరాజు, మున్నూరు రమేష్, డా.వెంకటేశ్వర రెడ్డి, ఆంజనేయులు,గంగన్న, శ్రీకృష్ణ, ఈశ్వర్‌గౌడ్, వికాస్ నరసింహ, దేవన్న, చంద్రన్న, శ్రీనివాసులు, ఆయా మండలాల బిజెపి నేతలు పాల్గొన్నారు.

శాంతి కుమార్‌ను శాలువాతో సత్కరించి ఆశీర్వదిస్తున్న అర్చకులు

పిల్లల భవిష్యత్తును నాశనం చేయవద్దు

నారాయణ పేట, నవంబరు 22 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లాకేంద్రంలో ప్రభుత్వ గ్రౌండ్ పాఠశాలలో బాల్య వివాహాలు, బాల కార్మికులు,ఆడపిల్లల రక్షణపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జాతీయ న్యాయ సేవాధికారుల ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మీపతి గౌడ్ ఈ కార్యక్రమాన్ని నడిపించారు. వారు మాట్లాడుతూ బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత సమాజ అభివృద్ధికి కీలకమని తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మికత్వం పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, శారీరక-మానసిక ఎదుగుదలను అడ్డుకుంటాయని పేర్కొన్నారు. విద్య ప్రతి బాలుడి ప్రాథమిక హక్కు అని, 6-14 ఏళ్ల పిల్లలకు విద్యా హక్కు చట్టం అమలులో ఉందని గుర్తు చేశారు. పిల్లల అక్రమ రవాణా తీవ్రమైన నేరమని, పేదరికం మరియు కుటుంబ సమస్యలు ఈ ప్రమాదాన్ని పెంచుతున్నాయని వివరించారు.అలాంటి పిల్లలు తీవ్రమైన మానసిక-శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటారని జ్ఞాపకం చేశారు. పిల్లల కోసంస్నేహపూర్వక న్యాయ వ్యవస్థ, చట్టపరమైన సహాయం అందుబాటులో ఉండాలని అన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నంబర్‌కు కాల్ చేసి సేవలు పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతయ్య, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ అబ్దుల్ నయీమ్, డీఎంసీ నర్సిములు, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మీపతి గౌడ్

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

జడ్చర్ల, నవంబర్ 22,ప్రభాతవార్తః ఫైర్ ఫ్లైస్, సూపర్ నోవా శిబిరాల విజయవంతమైన కొనసాగింపుగా, వాయిస్ సంస్థ ఆధ్వ ర్యంలో బాలుర కోసం పోచమ్మగడ్డ సమీపంలోని టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ (బాయ్స్) బాలానగర్ ప్రాంగణంలో ఒకరోజు అవుట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు.టాండా, మల్లెబొంపల్లి, జడ్చర్ల పరిసరప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.కార్యక్రమంలో భద్రత, భవిష్యత్ ప్రణాళిక, లింగ అవగాహన, ఆత్మవిశ్వాస అభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై నిపుణులు బాలురకు మార్గదర్శనం అందించారు. అంతే కాకుం డా,మునుపటి శిబిరాలలో నేర్పిన నైపుణ్యాలను మరింత బలో పేతం చేయడానికి వివిధ కార్యాచరణలు చేపట్టగా, విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ శ్రీ ఆర్.రవీంద్రప్రసాద్ మాట్లా డుతూ వాయిస్ సంస్థ నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్య క్రమాలు బాలురలో చైతన్యంపెంచి,భవిష్యత్‌లోసరైన నిర్ణయాలు తీసుకోవడంలోఎంతోఉపయోగపడతాయి"అని అభినందించారు.

26న ఆల్ ఇండియా టోర్నీ ఎంపికలు

- పీయూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబర్ 22,ప్రభాతవార్తః అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ వాలీబాలు స్త్రీ , పురుషుల జట్ల యొక్క ఎంపికలను ఈనెల 26న నిర్వహిస్తున్నట్లు పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి జి ఎన్ శ్రీనివాస్,రిజిస్ట్రార్ పూస రమేష్ బాబుహాజరుకానున్నారు. అయితే ఇందులో ఎంపికైన క్రీడాకారులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో లో పాల్గొనేందుకు స్త్రీల జట్టు ఎస్ఆర్ ఎం యూనివర్సిటీ చెన్నైలో జరుగు పోటీల్లో, పురుషుల వాలీబాల్ జట్టు జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడలో డిసెంబర్ 10నుండి 14. 2025 వరకు జరుగు పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు.ఈ యొక్క పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల వయసు 17 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. ప్రతి కళాశాల నుంచి 5 మంది క్రీడాకారులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాషాయ జెండా ఎగరాలి

▶▶ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్

పిరట్వాన్‌పల్లిలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉప్పునుంతల, నవంబరు 22 ప్రభాతవార్త: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాషాయ జెండా ఎగరాలని, పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు నడుము బిగించాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పిరట్వాన్ పల్లి గ్రామంలో బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ బలోపేతం చేస్తూ గ్రామాలలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు బిజెపి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజ్, జిల్లా పార్టీ అధ్యక్షులు వేముల నరేందర్ రావు, బిజెపి అధికార ప్రతినిధి సోలంకి శ్రీను, మహేందర్, శంకర్ మాదిగ, రాకేష్,మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తోళ్ళ మహేష్ యాదవ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు మొగిలి అంజి, ఏల సురేందర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపిలో చేరిక మండలంలో వివిధ పార్టీల నుంచి పలువురు బిజెపి పార్టీలోకి చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

నేడు ఉప్పునుంతలకు ఎమ్మెల్యే రాక

ఉప్పునుంతల, నవంబరు 22 ప్రభాతవార్త : నేడు తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఉప్పునుంతలకు రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నేడుఆదివారం సాయంత్రం 4 గంటల కుముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

లాటరీ పద్ధతిలో మహిళా వార్డు ర

మహిళలు ఆర్థికంగా ఎదిగాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయించి ఆర్టీసీ ద్వారా నడిపిస్తే, వాటి అద్దెల రూపం లోనూ సంపాదించే అవకాశం ఏర్పడిం దన్నారు. వరి ధాన్యం కొను గోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్ప గించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిం దన్నారు. 200 యూనిట్ల లోపువిద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందు కు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. ర్యాలంపాడు వంటి ముంపు గ్రామాల్లో అత్యధిక ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. కొద్ది రోజుల కిందట గోనుపాడు గ్రామంలో మృతి చెందిన ఒక మహిళా సంఘ సభ్యురాలి అంత్యక్రియల నిమిత్తం గ్రామంలోని అన్ని సంఘాల సభ్యులు కలిసి రూ.36వేలు జమ చేసివారి కుటుంబానికి అందజే యడం అభినందనీయమన్నారు. మహిళా సంఘాలతో ప్రతి ఒక్కరిలో సత్సంబంధాలు ఏర్పడడమే కాక, కలిసికట్టుగా ఉండేందుకు ఈ సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. ప్రభుత్వం మరణించిన మహిళ సంఘాల సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించేందుకు రూ. లక్ష బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 80,000 మందికి పైగా మహిళా సంఘాల సభ్యులు ఉన్నారని, వీరితోపాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు నిండిన ఆడపడుచులు అందరికీ ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల్లో లేని ఇతర ఆడబిడ్డలను కూడా సంఘాల్లో చేరేలా ప్రోత్సహించాలని, ఫలితంగాకుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదిగేందుకుఅవకాశం ఉంటుందన్నారు. మహిళలను ప్రోత్సహిస్తే ఏ రంగం లోనైనా రాణిస్తారని, ఫలితంగా వారి కుటుంబ అభివృద్ధితోపాటు దేశ ప్రగతిలో ముఖ్య భూమిక వహిస్తారనడంలో అతిశయోక్తి లేదన్నారు. ధరూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి కలెక్టర్ పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, గద్వాలమార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, ఎంపీడీవోలు శైలజ, కృష్ణమోహన్, తహసిల్దార్ నరేందర్, డిపిఎం అరుణ, ఆయా మండలాల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, సంగీత, ఇతర సభ్యులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపి క్లినిక్‌లను సీజ్ చేసిన వైద్యాధికారులు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ఎంపి క్లినిక్ లపై చర్యలు తప్పవని అన్నారు. చుట్టుపక్కల పల్లెల అమాయక ప్రజల ఆరోగ్యాల తో చెలగాటమాడుతూ రోజుకు వేల రూపాయలు సంపాదనకు మరిగిన ఆర్ఎంపీలపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాల్సి ఉందని వారి నియమ నిబంధనలకు మించి వైద్యం చేయడంగాని ప్రైవేటు డాక్టర్లకురిఫర్ చేయడంగాని స్కానింగ్ సెంటర్లకు ల్యాబ్ లకు రిఫర్ చేయడం గాని చేస్తే అట్టి వారిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు. నవాబుపేట వైద్యాధికారులు మెడికల్ ఆఫీసర్ డా. శ్రవణ్‌కుమార్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు శరభ లింగం పోలీస్ అధికారులు ఉన్నారు.

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

నారాయణ పేట, నవంబరు 22 ప్రభాతవార్త : నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు జాజాపూర్ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కోటి మంది మహిళలకు కోటి చీరలు" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళలకు చీరలను అందజేశారు. స్థానిక మహిళల్లో ఉత్సాహం నెలకొనగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో చేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి,పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్ హాజరయ్యారు. మహిళల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని వారు పేర్కొన్నారు. చీరల పంపిణీ ద్వారా ప్రతి మహిళకు పండుగ సందర్భంగా సహాయం అందించడమే ఈ పథక ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని మహిళలు ఈ కార్యక్రమంతో సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ చర్యలను అభినందించారు.

దామరగిద్ద, నవంబరు 22 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చీరలను ప్రతి మహిళ ఇంట్లో ఫంక్షన్లకు దేవాలయాలకు వెళ్లడానికి వస్తుందని ప్రత్యేకంగా సిరిసిల్ల నుంచి చేయించడం జరిగింది అని అన్నారు.జిల్లా మైనారిటీ కోఆప్షన్ మెంబర్ ఖాజా మియా మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేకంగా ప్రభుత్వం ద్వారా ఉచిత బస్సు, పెట్రోల్ పంపు మండల మహిళా సమాఖ్య కు ప్రత్యేకంగా ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీకే వెంకటప్ప, ఎంపిటిసి మంజుల కన్కిరెడ్డి మండల నాయకులు ఏపీఎం ఆంజనేయులు, సీసీలు కిష్టప్ప, అంజిలప్ప, హనుమంతు, గోపాల్, వివోఏలు తుల్జాభాయ్, నరేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ల కోసం చీటీల ద్వారా ఎంపిక

ఊట్కూర్, నవంబరు 22 ప్రభాతవార్త: గ్రామపంచాయతీ సెకండ్ ఆర్డినరీ ఎలక్షన్-2025లో భాగంగా మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు చెందిన 220 వార్డుల మహిళా రిజర్వేషన్లను నిర్ణయించడానికి అధికారుల సమక్షంలో చీటీల ద్వారా ఎంపిక విధానం నిర్వహించారు. రిజర్వేషన్ కోసం ప్రతి వార్డు నంబర్‌ను ప్రత్యేక చీటీలలో నమోదు చేసి, వాటిని పాత్రలో వేసి యాదృచ్ఛికంగా తీసిన చీటీల ఆధారంగా మహిళా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడిందని వారు స్పష్టం చేశారు.గ్రామస్థాయిలో మహిళల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంపొందించడంలో ఈ రిజర్వేషన్ విధానం ముఖ్య భూమిక వహించనుందని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఎన్నికల సందడి ఇప్పటికే గ్రామాల్లో పెరుగుతోంది.

భూత్పూర్ మండలంలో 19 జీపీలు, 174 వార్డుల రిజర్వేషన్ ఖరారు

భూత్పూర్,నవంబర్ 22,ప్రభాతవార్త: భూత్పూర్ మండలంలోని 19గ్రామ పంచాయతీలలో 174 వార్డులకు గాను శనివారం మండల పరిషత్ అధికారులు రిజర్వేషన్లు ప్రకటించారు.ఇందులో 98వార్డు లు జనరల్‌కు కాగా,76వార్డులు వివిధ కేటగిరిలకు సంబంధించి మహిళలకు రిజర్వేషన్ కల్పించారు.2011 జనాభా ప్రాతిపదికన ఎస్సీ,ఎస్టీల రిజర్వేషన్,2024 సామాజిక సర్వే ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు.రిజర్వేషన్ల ప్రకారం 13స్థానాలు ఎస్టీ(మహిళ),14స్థానాలు ఎస్టీ(జనరల్),12స్థానాలుఎస్సీ(మహిళ),19స్థానాలుఎసీ(జనరల్), 16స్థానాలు బీసీ(మహిళ), 24 స్థానాలు బీసీ(జనరల్)లకు కేటాయించారు. ఇవికాకుండా అన్‌రిజర్వుడ్(మహిళ)కు 35 వార్డులు, జనరల్‌కు 41 స్థానాలు రిజర్వు అయ్యాయని ఎంపీడీఓ ఉమాదేవి,ఎంపీఓ శ్రీదేవిలు తెలిపారు.

సర్పంచుల రిజర్వేషన్లు : జనాభా ప్రాతిపదికన సర్పంచుల రిజర్వేన్లు ఖరారైనట్లు తెలిసింది. భూత్పూర్ మండలంలోని 19గ్రామపంచాయతీల సర్పంచులకు రిజర్వేషన్ ఖరారు చేసినట్లు తెలిసింది.తాటిపర్తి(జనరల్),కొత్తూరు(బీసీ-మహిళ),కరివెన(బీసీ-మహిళ),వెల్కిచర్ల(బీసీ-జనరల్),భట్టుపలి(ఓసీ-జనరల్), మద్దిగట్ల(ఎస్సీ-జనరల్),కప్పెట(బీసీ-జనరల్), కొత్తమొల్గర(ఓసీ-జనరల్), పోతులమడుగు(ఓసీ-జనరల్),అన్నాసాగర్(ఓసీ-జనరల్),రావులపల్లి(బీసీ-జనరల్),శేర్పల్లి హెచ్(ఎస్సీ-మహిళ),హస్నాపూర్(ఓసీ-జనరల్),తాటికొండ(ఓసీ-మహిళ), పాతమొల్గర (ఎస్సీ-జనరల్), పెద్దతండా(ఎస్టీ-మహిళ),లంబడికుంట తండా(ఎస్టీ-జనరల్), ఏవీఆర్ తండా (ఎస్టీ-జనరల్), చౌలతండా(జనరల్)కురిజర్వు అయ్యాయి.

మారుమ్రోగిన అయ్యప్ప స్వామి నామస్మరణ

నారాయణ పేట, నవంబరు 22 ప్రభాతవార్త : పట్టణంలోని పత్తిబజార్‌లో శనివారం భక్తి శ్రద్ధల నడుమ అయ్యప్ప స్వామి నామస్మరణ మారుమ్రోగింది. సీనియర్ మాలధారణ గురు స్వామి అప్పి మాట్లాడుతూ అయ్యప్ప మలధారణ మోక్షానికి మార్గమని, 41 రోజులపాటు దీక్ష పాటించి శబరిమల యాత్ర చేయడం మానవ జన్మ సార్థకతను చాటుతుందని తెలిపారు. అప్పిస్వామి స్వగృహంలో సుమారు మూడు గంటలపాటు గణపతి, అయ్యప్ప, సుబ్రహ్మణ్య స్వామి వారి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తులకు మహాభిషేకం చేసి పుష్పాలంకరణ, నైవేద్యం, మహా మంగళ హారతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకార్ల భీమయ్య, ఉమాపతి, లింగు, కన్నయ్య, అశోక్ బాబు, మహేష్, మణి, మొహన్, సచిన్, సత్తి పాల్గొన్నారు.

లోకపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

నారాయణ పేట, నవంబరు22 ప్రభాతవార్త : నారాయణ పేట జిల్లాలో ఈ నెల 27న జరగనున్న సదర్ సయ్యాట సదస్సు విజయవంతం కావాలనే ఆకాంక్షతో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా శాఖ కన్వీనర్ రఘువీర్ యాదవ్ శనివారం లోకపల్లి గోపాలస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సదస్సు విజయోత్సవం కోసం దేవుని దర్శించుకుని హోమాలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతికార్యక్రమాన్ని సమగ్రంగానిర్వహిస్తున్నామని తెలిపారు. పూజా కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గోపాల్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చిన్నయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కొండ చెన్నకేశవ యాదవ్ పాల్గొన్నారు. గంటన్నగారి వెంకటేష్ యాదవ్, పట్టణ కోశాధికారి బైరంకొండ నరసింహులు యాదవ్ కూడా హాజరైనారు. గుడి కమిటీ మాజీ కోశాధికారి అభినందన్, ఫంక్షన్ హాల్ ప్రతినిధులు కార్యక్రమ నిర్వహణలో భాగమయ్యారు. పూజల అనంతరం రాబోయే సదర్ సయ్యాట సదస్సును ప్రజల సహకారంతో విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్తులు,భక్తులుకూడా కార్యక్రమంలోపాల్గొని రఘువీర్‌యాదవ్‌కు తమ ఆశీర్వాదాలు తెలిపారు.

ఖాతాల్లోకి బోనస్

- సన్న ధాన్యం బోనస్ డబ్బులు జమ
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 22, ప్రభాతవార్త: జిల్లాలో రైతుల నుండి వరి ధాన్యం కొనుగోలు కోసం వానాకాలం (ఖరీఫ్) 2025-26సీజన్ సందర్భంగా మొత్తం 190 కొనుగోలు కేంద్రాలు నవంబర్ మొదటి వారం నుండి ప్రారంభించారు. కొనుగోలు కార్యక్రమం క్రమంగా వేగం అందుకుంటూ, నేటి వరకు 13,705 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2,394 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు.ఇప్పటివరకు 320 మంది రైతులకు రూ.4.33 కోట్లు చెల్లింపులు జారీ చేశారు. కొనుగోలు వేగవంతం, కేంద్రాల ఇన్‌చార్జ్‌ల ద్వారా ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయడానికై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌తో కలిసి అధ్యక్షతన సమీక్షలు నిర్వహిస్తూ కొనుగోలు కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ సీజన్‌లో పోల్కంపల్లి (5) మంది రైతులు 304.800 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని విక్రయించగా, వారికి బోనస్ మొత్తం రూ.1,52,400/ను ప్రభుత్వ ఖాతానుండి జమ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జమ అయిన తరువాత బోనస్ మొత్తం కూడా ఒక వారంలోపే రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని అధికారులు స్పష్టం చేశారు.ఇప్పటి వరకు 78 మంది రైతులకు సంబంధించిన బోనస్ మొత్తం రూ. 21.67 లక్షలు ప్రభుత్వ ఖాతా నుండి ప్రాసెస్‌లో ఉండగా, ఇవి తదుపరి 2-4 రోజుల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ కానున్నాయి.రైతులు దళారులను నమ్మి తమ పంటను తక్కువ ధరకు అమ్మకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మాత్రమే తీసుకురావాలని జిల్లా అధికారులు విజ్ఞప్తి చేశారు.బోనస్ అందదనే వదంతులను నమ్మవద్దని, అన్ని చెల్లింపులు విధివిధానాల ప్రకారం జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్‌స్పష్టం చేశారు. రాబోయే వారం నుండి ధాన్యం కొనుగోళ్లు ఇంకా వేగం సంతరించుకుంటాయని అధికారులు తెలిపారు.

మహిళల గౌరవం పెంచుతాం..

- మహిళా సంక్షేమానికి పెద్దపీట
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- కలెక్టర్ విజయేంద్ర బోయి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్‌తో కలిసి మహిళలకు చీరల పంపిణీ

చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం, కొత్వాల్

మహబూబ్‌నగర్బ్యూరో, నవంబర్22,ప్రభాతవార్తః మహబూబ్ నగర్ శిల్పారామం ఆడిటోరియంలో శనివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వైభవంగా ప్రారంభమైంది. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన1,847 స్వయంసహాయ సంఘాలులోని 19,102 మహిళలకు ఉన్నత నాణ్యత గల చీరలను పంపిణీ చేశారు. ఇవి స్వయం సహాయ సంఘాల సభ్యులకు అధికారిక యూనిఫాంగా ఉపయోగించ బడనున్నాయి. కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ విజియేందిర బోయిలు కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలని ప్రభుత్వం మహిళలకు కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్.టిసి.బస్సులలో ఉచిత ప్రయాణం, 200యూనిట్‌ల వరకు ఉచిత కరెంట్, ఆర్.టి.సి కి.బస్సులు కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వడం, మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీలేని రుణాలుతదితర ఆర్థికస్వావలంబన కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మహిళలకు గౌరవం పెంచేలా సిరిసిల్ల నేత కార్మికులు నేసిన నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ దవాఖానలో డెలివరీ అయిన నియోజకవర్గ మహిళలకు హెల్త్ కిట్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ వరి కొనుగోలు, పెట్రోల్ బంకులు, ప్రతి నియోజకవర్గానికి ఒక సోలార్ ప్యానెల్ వంటి పలు కార్యక్రమాల ద్వారా మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో అభివృద్ధి చర్యలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. నాణ్యత చీరలను ప్రతి అర్హులైన మహిళలకు ద్వారా పంపిణీ చేసి మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి కేంద్రంగా నిలబెడతామని అన్నారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మహిళలకు ప్రాధాన్యతనిచ్చే పాలనను అమలు చేస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ నియోజకవర్గ ప్రత్యేకఅధికారి నర్సింహులు, మహబూబ్‌నగర్ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు కె.స్వాతి పాల్గొన్నారు.

డీసీసీ పగ్గాలు

- ఐదు జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపిక
- మూడు జనరల్, ఒక బీసీ, ఒక ఎస్సీ కేటాయింపు
- మూడు దశాబ్దాలకు మహబూబ్‌నగర్ పగ్గాలు బీసీకి
- సంజీవ్ ముదిరాజ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 22,ప్రభాతవార్తః కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి అధిష్టానం చర్యలు తీసుకుంటున్నది. ఇందులో భాగంగా స్థానికంగా పార్టీని చక్కబెట్టేందుకు పావులు కదుపుతున్నది. కాంగ్రెస్ పార్టీ ఇందులో భాగంగా జిల్లా అధ్యక్ష పదవులను పార్టీ అధిష్టానం శనివారం ప్రకటించింది. ఈమేరకు ఉమ్మడి జిల్లాలోని ఐదు జిల్లాలకు అధ్యక్షులను కేటాయించింది. స్థానిక సంస్థల ఎన్నికల మేర జిల్లా అధ్యక్ష పదవులను నియమించడంతో పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా సంజీవ్ ముదిరాజ్ నియమకం అయ్యారు. దశాబ్దాల కాలంగా బీసీకి డీసీసీ అధ్యక్ష పదవి దక్కలేదని ఈసారి బీసీకి పగ్గాలు దక్కడంతో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంజీవ్ ముదిరాజ్ ప్రొఫైల్

సంజీవ్ ముదిరాజ్ 1964లో జన్మించారు. పార్టీ మొదటి నుంచి కష్ట పడుతూ వివిధ హోదాల్లో తనదైన శైలిలో పార్టీకి సేవలందించారు. 2004,2009,2011,2014,2018 ఎన్నికల్లో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో యాక్టివ్‌గా పని చేశారు.1984 -85లో ఎంపీఎస్ కళాశాల స్టూడెంట్ యూనియన్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. 1995 నుంచి 2013 నవంబర్ వరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.1987 నుంచి 2018 వరకు ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీగా సేవలందించారు. 2013 నుంచి 2023 వరకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేశారు. ప్రస్తుతం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. భార్య అనుపమ ఖైరతాబాద్ ఈఎస్ఐ దవాఖానలో సివిల్ సర్జన్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. కూతురు, కొడుకు ఉన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 2,40,000 ఓటర్లు ఉండగా అందులో 1,45,000 బీసీ ఓటర్లు ఉండగా, 45వేల ముదిరాజ్ ఓట్లు ఉన్నట్లు సమాచారం.

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల వివరాలు

జిల్లా	అధ్యక్షుడు
1.మహబూబ్‌నగర్	సంజీవ్ ముదిరాజ్
2.నాగర్‌కర్నూల్	డా.చిక్కుడు వంశీకృష్ణ
3.గద్వాల	ఎం రాజీవ్‌రెడ్డి
4.వనపర్తి	కే శివసేనారెడ్డి
5.నారాయణపేట	కే ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

మద్దూరు మున్సిపాలిటీలో శానిటేషన్ పనుల పరిశీలన

మద్దూరు, నవంబరు 22 ప్రభాతవార్త : మద్దూరు మున్సిపాలిటీ పరిధిలో ఉదయం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్‌అమరగడ్డ ప్రాంతంలో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అమరగడ్డలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నందున బోర్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు విన్నవించారు. తదుపరి, గురుకుల పాఠశాల వెనుక ప్రాంతంలోనిశానిటేషన్ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. ప్రతి వార్డు పరిధిలో శానిటేషన్‌ను నియమితంగా, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్లకు కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, శ్రీనివాసులు సహా మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓ కిషోర్ కుమార్‌కు ఘన సన్మానం

ఊట్కూర్, నవంబరు 22 ప్రభాతవార్త : ఊట్కూర్ మండలానికి కొత్తగా నియమితులైన ఎంపీడీవో కిషోర్ కుమార్‌ను గురువారం మండల కేంద్రంలో భా.రా.స నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కొత్త ఎంపీడీవో చురుకైన పాత్ర పోషిస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు, గ్రామ స్థాయి సమస్యలపై తక్షణ స్పందన, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఇబ్బదుర్ రెహమాన్, లక్ష్మారెడ్డి, మోట్కూర్ తరుణ్, కోరం శివరాజ్ రెడ్డి, వడ్ల మోనప్ప, సమ్మీహుల్లా తదితరులు పాల్గొన్నారు.

మహిళలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

లింగాల, నవంబరు 22 ప్రభాతవార్త: మహిళలను ఆర్థికంగా అని రంగాల్లో అభివృద్ధి చెందాలనే లక్ష్య సాధనని ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం లింగాల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులకు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణమాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి నవంబర్ 19 పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు కేటాయించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రాష్ట్రంలో రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరికి సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పాండు నాయక్, రాజేశ్వరి,ఎపిఎమ్ విజయ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, శ్రీనివాస్‌రాథోడ్, నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

విద్యార్థులకు మెటిరీయల్ అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

ఆస్తులు కాదు..చదువే శాశ్వతం

(మొదటి పేజీ తరువాయి)

హాస్టళ్లలో మొదటి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించబోతున్నామని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ విద్యార్థుల ట్యాలెంట్ పైన తనకు పూర్తి నమ్మకం విశ్వాసం ఉందన్నారు. శ్రీలలితాంబిక తపోవనంలో విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ పొందారని, వీరిలో చాలా మంది రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తారనే నమ్మకం తనకు ఉందని ఆయన తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులకు తల్లిదండ్రులు పిల్లలను ఫోన్లు దూరంగా ఉంచాలన్నారు. ఈ శిక్షణ శిబిరానికి శ్రీ లలితాంబిక తపోవనం లో అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఆలయ

ప్రతిపక్షాల ఊహకందని విధంగా మక్తల్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని దాంతో పాటుగాఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించామని త్వరలోనే ముఖ్యమంత్రి చేత డివిజన్ ఏర్పాటు కోసం ప్రత్యేక ప్రకటన చేయించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లుగా ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ స్ఫూర్తితో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రాజకీయాల కతీతంగా అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి సహకరించకుండా ప్రతిపక్షాల నాయకులు అనవసర రాజకీయాలు చేస్తూ గల్లీలో ప్రెస్మీట్లో నిర్వహిస్తూ ఉనికి చాటుకునేందుకు తాపత్రయ పడుతున్నాయని ఆయన పరోక్షంగా బిజెపి మరియు టిఆర్ఎస్ పార్టీలపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటుచేసి రక్త శుద్ధి రోగులకు ప్రాణదానం చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిచ్చేయంతో పని చేస్తుందని అందులో భాగంగానే ఆత్మకూరు పట్టణంలో నూతన డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న డయాలసిస్ కేంద్రానికి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి జనరేటర్ మరియు సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల ఆయన కలెక్టర్ ను అభినందించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న తనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పరోక్షంగా స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీఅభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక విభాగం చైర్మన్ నాగరాజు గౌడ్ మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు రహమతుల్లా ఆత్మకూర్ పిఎసిఎస్ అధ్యక్షులుగాడి కృష్ణమూర్తి ఆత్మకూరు మండలపార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ పార్టీఅధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు వెంకట నరసింహారావు మణి వర్ధన్ రెడ్డి గాలి పంపు శ్రీనివాసులు గణేష్ మహమ్మద్ రఫీ నాగేష్ దామోదర్ తదితరులతో పాటుగా మహిళా సమాఖ్య సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఇటిక్యాల నవంబర్ 22, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా శనివారం అల్లంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డ్ లో మహిళలకు చీరల పంపిణిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలలో. రైతు బంధు పథకంమహిళలకు 2500 పెన్షన్. వికలాంగులకు 4000 పెన్షన్. కల్యాణ లక్ష్మి ద్వారా ఆధారంగా తులం బంగారం. సకాలంలో అందే విధంగా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని స్వయం సహాయక సంఘాలలో ఉన్న వారికి మాత్రమే కాకుండా రేషన్ కార్డు కలిగి 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు అందే విధంగా చూడాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మరియు మహిళ మండలి సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

సామాజిక సేవలో లయన్స్ క్లబ్‌ది ప్రత్యేక పాత్ర

డయాబెటిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త: సామాజిక సేవలో లయన్స్‌క్లబ్‌ది ప్రత్యేక పాత్ర అని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు, తహసీల్దార్ ఉమా, ఎస్సై వీరబాబులు అన్నారు. శనివారం చారకొండ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని జూలూరు రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించడంతోపాటు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శిబిరంలో 265మందికి ఉచితంగా డయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, చార్టర్ ప్రెసిడెంట్ కలిమిచెర్ల రమేష్, ప్రచార కార్యదర్శి గణేష్, మేకల శ్రీనివాస్, గందెరవి, క్యాంపు చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్, నిర్వాహకులు శ్యాంసుందర్, రాముని రామనాథం, మాజీ జెడ్పిటిసి వెంకట్ గౌడ్, మాజీ ఎంపిటిసి బలరాం, గజ్జె యాదయ్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాచమల్ల చంద్రశేఖర్, లక్ష్మణ్, జెసిబి వెంకటయ్య పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌని అమరేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, నవంబరు 22 ప్రభాతవార్త: పేదోడి సొంతింటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గుడిబండ గౌని అమరేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం గుడిబండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన 11 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. ముగ్గురికి గాను 4 లక్షలు, ఒక్కరికి గాను మూడు లక్షల 40 వేలు, నలుగురికి రెండు లక్షల రూపాయలు, ముగ్గురికి ఒక లక్ష రూపాయలు సొంతిల్లు కట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి, గుడిబండ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

రోడ్ల దుస్థితిని వెంటనే పరిష్కరించాలి

నారాయణ పేట, నవంబరు 22 ప్రభాతవార్త : పట్టణంలోని చౌక్ బజార్, సరబ్ బజార్, శివాజీ నగర్ నుంచి పల్లా బ్రిడ్జ్ వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బ తిన్నాయని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందునామాజీ పేర్కొన్నారు. ఈ రహదారి పరిస్థితి ఎంతో దారుణంగా మారడంతో ప్రజలు ఒకచోట నుంచి మరొక చోటికి వెళ్లడం చాలా కష్టమైందని తెలిపారు. వర్షాకాలం తరువాత గుంతలతో నిండిపోయిన ఈ రహదారి వాహనదారులకు, నడిచే పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నట్టు చెప్పారు. ప్రమాదాల అవకాశాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకుని కొత్త సీసీ రోడ్డును వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంజిత్ గంగ్వార్‌కు నామాజి వినతి పత్రం అందజేశారు. పట్టణ ప్రజలకు భద్రతతో కూడిన రహదారి అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన గుర్తుచేశారు. రోజు వేలాది మంది ప్రయాణించే ఈమార్గం దశాబ్దాలుగా నిరక్ష్యాన్లికి గురవుతోందని పేర్కొన్నారు. రహదారి పనులను అత్యవసరంగా ప్రారంభించి ప్రజలకు ఉపశమనం కల్పించాలనివిజ్ఞప్తి చేశారు. సమస్యపై అధికారుల స్పందనతో ప్రజలకు త్వరలోనే మంచి రహదారి అందుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

తూకం చీరలు కాదు.. నేత చీరలు

- కాంగ్రెస్ పభుత్వం మహిళలకు పెద్దపీట
- ఇందిరమ్మ చీరల పంపిణీలో మంత్రి వాకిటి శ్రీహరి
- డిసెంబర్ 1న మక్తల్‌కు ముఖ్యమంత్రి రాక
- సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, జిల్లా కలెక్టర్

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త: వచ్చే నెల డిసెంబర్ 1వ తేదిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మక్తల్‌కు విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ, అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం మక్తల్‌లో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం డిసెంబర్ 1వ తేదీన మక్తల్ మండలం గొల్లపల్లి శివారులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌శంకుస్థాపన/భూమిపూజచేసే దాదాపు 20 ఎకరాలలోని స్తలాన్ని మంత్రి, కలెక్టర్ పరిశీలించారు. అలాగే కాట్రేపల్లి వద్ద మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులకు భూమిపూజ, మక్తల్ నుండి నారాయణపేట వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు సీఎం భూమిపూజ చేయనున్నారు. ఆయా పనులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూరినత చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు. అనంతరం మక్తల్ తహసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డా. వినీత్‌తో కలిసి సీఎం మక్తల్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా అధికారుతో సమీక్ష జరిపారు. గొల్లపల్లి వద్ద సీఎం హెలిప్యాడ్ ఏర్పాట్లను చూసుకోవాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూమి పూజ ఏర్పాట్లు, అక్కడి నుంచి సీఎం బై రోడ్ నుంచి వస్తారని, రహదారి పొడవునా భద్రత, రహదారుల వెంబడి చెట్ల పొదలు తొలగించాలని చెప్పారు. కాట్రేపల్లి వద్ద మక్తల్, నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పైలాన్ ఏర్పాటు, ఆ తర్వాత మక్తల్, నారాయణపేట బిటి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. భూమిపూజ అనంతరం ముఖ్యమంత్రి మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారని, ఆలయం వద్ద ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. చివరగా గొల్లపల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం హాజరు అవుతారని, బహిరంగ సభకు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చే ప్రజాప్రతినిధులు, ప్రజల వాహనాలను నిలిపేందుకు అవసరమైన స్థలాన్ని, వివిపిల వాహనాల పార్కింగ్, మైక్‌సెట్, ఎల్ఈడీ తెరల ఏర్పాటు, బహిరంగ సభకు అవసరమైన మిగతా ఏర్పాట్లపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో చర్చించి ముఖ్యమంత్రి మినిట్ టు మినిట్ పర్యటన షెడ్యూల్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా మక్తల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలను రాష్ట్ర పాడి పశుసంవర్ధక క్రీడాయువజన మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాంగ్వార్, డీఆర్డీవో మొగులప్పతో కలిసి మహిళలకుచీరలు అందించారు. నారాయణపేట జిల్లాలో తొలిసారిగా మక్తల్‌లోనే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని, ఇందిరమ్మ చీరలు తూకం చీరలు కాదు ..నేత చీరలుమంత్రి వాకిటి శ్రీహరితెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జి.లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, కోళ్ళ వెంకటేష్, కట్టా సురేష్ కుమార్ గుప్తా, రాజప్పగౌడ, చెన్నయ్యసాగర్, ఎంపీడీవోలు, ఏటీఎంలు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. సీఎం పర్యటనలో ఎక్కడా ప్రోటోకాల్ తప్పవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డీఎస్పీ నల్లపు లింగయ్య, డిఆర్డిఏ మొగులప్ప, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీధర్, ఆర్‌అండ్‌బి ఈఈ వెంకట రమణయ్య, పంచాయతీరాజ్ ఈఈ హీర్యానాయక్, విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటరమణ, డివైఎస్ఓ వెంకటేష్, డిపిఆర్‌ఓరషీద్, మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు అందజేసిన మంత్రి, కలెక్టర్

మహిళలకు చీరలు అందజేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలకు..
- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

చిన్న చింతకుంట, నవంబరు22 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు లక్ష్యంతో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు షూ, టై, బెల్టుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా విని మంచి మార్కులు సాధించి పై చదువుల్లో రాణించాలని ఆయన కోరారు. విద్యతో పాటు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. సుదూర గ్రామాల నుంచి చెప్పులు లేకుండా పాఠశాలకు వస్తున్నారని, కొన్ని కంపెనీలు సేవా దృక్పథంతో పాఠశాలలోని విద్యార్థులకు షూ, బెల్టులు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ఉత్తమ విద్య అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలి పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నామని మీరు కూడా ఇష్టంతో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కొరకు ఐదు లక్షలు, స్టేజీ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం 2965 విద్యార్థిని విద్యార్థులకు షూ, బెల్టు, టైలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, పిసిసి ఆర్గనైజేషన్ సెక్రటరీ అరవింద్ కుమార్‌రెడ్డి, ఎంఈఓ మురళీకృష్ణ, పాఠశాల జిహెచ్ఎం మాధవిలతోపాటు నాయకులు వెంకటేష్, రంజిత్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, నవంబర్ 22 ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా వారి సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో శనివారం ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విచ్చేసి ఏపీఎం శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే మహిళలకు చీరలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, రషీద్, అలీ, శ్రీను ముదిరాజ్, పుల్లయ్య, రమేష్, కిష్టాలు, సమైక్య సిబ్బంది ఉన్నారు.

ఓటు చోరీకి పాల్పడుతున్న బిజెపి ప్రభుత్వం

సంతకాల సేకరణలో కాంగ్రెస్ నాయకులు

కంసానిపల్లిలో సంతకాల సేకరణ చేపడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

ఉప్పునుంతల, నవంబరు 22 ప్రభాతవార్త: బిజెపి, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పాల్పడుతున్న ఓటు చోరిపై శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మెంబర్ వెల్టూరి రేణయ్య ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు చోరీ పై అవగాహన కల్పిస్తూ బిజెపి, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కలిసి డెమొక్రటిక్ విధానములో జరిగే ఎలక్షన్ పద్ధతులను కూని చేస్తూ అత్యాధునిక టెక్నాలజీతో ప్రభుత్వానికి వ్యతిరేకంగాఉన్న ప్రజాప్రాయాన్ని తెలుసుకొని ఓటు చోరికి పాల్పడుతున్న భారత ప్రధాని భారత పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఓటు చోరి గురించి మొదట ఆగస్టు 2025 లో లేవనెత్తడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఎన్నికల జాబితాల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ను ప్రతిపక్షానికి మొగ్గు చూపే ఓటర్లను తొలగించడానికి, నకిలీ పేర్లను జోడించడానికి ఆయురంగా ఉపయోగిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ చేస్తున్న ఆరోపణలకు మద్దతుగా కోట్ల సంతకాలను సేకరించి బిజెపి ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్ అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కంసాని పల్లిలో నిర్వహించిన సంతకాల సేకరణలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెల్టూరి రేణయ్యతో పాటు రామకృష్ణ, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

టెన్నికాయిడ్ ఆటలో ప్రతిభ చాటిన మక్తల్ విద్యార్థులు

కోచ్‌లను, విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ అగ్రవాల్ ,ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా టెన్నికాయిట్ (రింగ్ బాల్) అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 21 వరకు హనుమకొండ ఐడిఎల్ పాఠశాలలో జరిగిన 9వ రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో మక్తల్ పట్టణంలోని కేరళ స్కూల్ బాలికలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,కోచ్ జుట్ల రాధిక ఆధ్వర్యంలో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో మంజుల(ఆరోస్థానం) వైష్ణవి (ఏడో స్తానం) పైజా(8వ స్థానం) అశ్విని (తొమ్మిదవ స్థానం) చైత్ర(10వ స్థానం) మాళవిక(11వ స్థానం) అనూష (12వ స్థానం) సంపాదించి మెడల్ ,ప్రశంసా పత్రాలు పొందినట్లు పాఠశాల డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్యేష్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటిన ఏడు మంది రింగ్ బాల్ క్రీడాకారిణులను, అందుకు కృషి చేసిన కోచ్ జుట్ల రాధికను ఈ నెల 22న పాఠశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్యేష్ , శోభనలు ఘనంగా సన్మానించి అభినందించారు. పాఠశాల డైరెక్టర్ మీరా, ప్రిన్సిపల్ అజయ్ బి.గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్ని కైట్ క్రీడల్లో ప్రతిభను చాటిన బాలికలను జిల్లా అధ్యక్షురాలు బి. దీప, కోశాధికారి డి. రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో అరుణ ,నరేందర్, ఉపాధ్యాయులకు విద్యార్థులు పాల్గొన్నారు.

లక్కీ డ్రా ద్వారా మహిళలకు 33శాతం వార్డుల రిజర్వేషన్లు ఖరారు

మక్తల్ టౌన్, నవంబరు 22 ప్రభాతవార్త : మక్తల్ మండలం పరిధిలోని 39 గ్రామపంచాయతీలో 33 శాతం మహిళా వార్డు సభ్యుల రిజర్వేషన్ల లక్కీ డ్రా ద్వారా తీస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరపున మండల పరిషత్ కార్యాలయం లో శనివారం మధ్యాహ్నం నిర్వ హించిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హను మంతు, బీజేపీ నాయకులు బలరాంరెడ్డి వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాది హామీ ఉద్యోగి మృతి

నర్వ, నవంబరు22 ప్రభాతవార్త: నర్వ మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గౌడ్ మృతి చెందారు. ఈజీఎస్ కార్యాలయంలో పని చేస్తున్న శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు తెలిపిన వివరాల మేరకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారము మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ పని చేసినంత కాలంఅధికారులు కార్యాలయ సిబ్బందితో ఎంతో అన్యోన్యంగా ఉంటూ విధులు నిర్వహించే వారని అటువంటి వ్యక్తి అనారోగ్యంతో అకాల మృతి చెందడం బాధాకరమన్నారు. ఎంపీఓ రాఘవేందర్, ఏపీఓ గౌరి శంకర్ తో పాటు పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

క్రషర్ మిషన్ పనుల పరిశీలన

మద్దూరు, నవంబరు 22 ప్రభాతవార్త : మద్దూరు మున్సిపాలిటీ శివారులోని సర్వే నంబర్110లో నూతన క్రషర్ మిషన్ ఏర్పాటు అవుతున్నదన్న సమాచారం నేపథ్యంలో ఆ ప్రాంత రైతులు గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కి ఫిర్యాదు చేశారు. మిషన్ వల్ల పంటలకు నష్టం సంభవించే అవకాశంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఫిర్యాదును వెంటనే పరిశీలించిన కలెక్టర్ అక్కడ ఎలాంటి నిర్మాణం లేదా కార్యకలాపాలు కొనసాగకుండా రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో శనివారం మద్దూరు మండల ఆర్ఐ అమరేందర్ శెట్టి స్థలాన్ని సందర్శించి, ప్రతిపాదిత క్రషర్ మిషన్ స్థలం, పరిసర ప్రాంతాలను పూర్తిగా పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ప్రాంతంలోపనులు చేపట్టకూడదని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు కూడా పాల్గొని తమ అభిప్రాయాలు అధికారులకు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మొక్కలు నాటి నీరు పోస్తున్న డీఈఓ రమేష్

వెల్దండ, నవంబర్ 22 ప్రభాతవార్త: పర్యావరణ